**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**ప్రచురణార్థం/ప్రసారార్థం :** **విజయవాడ,**

**తేది : 04 మార్చి, 2022.**

# నిర్వాసితులను నిరాశపర్చిన షెకావత్ పర్యటన

**- సిపిఐ(యం)**

పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రాంతాల్లో కేంద్ర ఇరిగేషన్ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి నేడు జరిపిన పర్యటన నిర్వాసితులను తీవ్ర నిరాశకు గురిచేసింది. నిర్వాసితుల పట్ల కేంద్రం నిర్లక్ష్య వైఖరిని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటి తీవ్రంగా ఖండిస్తున్నది. నిర్వాసితులకు పరిహారం, సంపూర్ణ పునరావాస కల్పన చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేయాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటి డిమాండ్ చేస్తున్నది.

వందలాది గిరిజన గ్రామాలు ముంపునకు గురవుతుండగా కేంద్ర మంత్రి రెండు జిల్లాల్లోని రెండు గిరిజనేతర గ్రామాలను పరిశీలించడంలోనే గిరిజనుల పట్ల పాలకుల శ్రద్ధ ఎంత ఉందో విదితమవుతోంది. పర్యటన సందర్భంగా నిర్వాసితులు తమకు న్యాయమైన పరిహారం లభించలేదని, పునరావాస కాలనీల నిర్మాణం నత్తనడకన సాగుతోందని, ప్రధానంగా పాఠశాల, రోడ్లు, మంచినీరు తదితర మౌలిక వసతులను ఏర్పాటు చేయకపోవడం పట్ల బాధను వ్యక్తం చేశారు. అయినా కేంద్ర మంత్రి నిర్వాసితుల పరిహారం గురించి ఒక్క మాట కూడా చెప్పకపోవడం గర్హనీయం.

పోలవరం నిర్వాసితుల పునరావాసంపై ముఖ్యమంత్రి గత ఎన్నికల హామీలను పునరుక్తి చేశారే తప్ప మంజూరు గురించి మాట్లాడలేదు. కేంద్రంతో పోరాడి నిధులను సాధించడానికి బదులుగా నిస్సహాయతను వ్యక్తం చేయడం సరికాదు. నిధులను రాబట్టడానికి కేంద్రప్రభుత్వాన్ని నిలవేయాలని ముఖ్యమంత్రిని కోరుతున్నాము. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి తమ సర్వస్వాన్ని త్యాగం చేసిన పేద ఆదివాసీ నిర్వాసితులకు ఇప్పటికైనా న్యాయం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నాము.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి